TS 24 0026809

ARK MEDIA
SUBSCRIBE

# నేటి ప్రభాతదర్శిని

మా వార్త రేపటి వెలుగుకు నిదర్శనం
ఎడిటర్ : కనుకుల అనంతరెడ్డి
జాతీయ తెలుగు దినపత్రిక
www.netiprabhatadarshini.in 94932 72754

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 258 | శుక్రవారం, అక్టోబర్ 09, 2026 | పేజీలు : 04 | వెల రూ. 2.00/

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

నేటి ప్రభాతదర్శిని దినపత్రికలో...

నియోజకవర్గ ఇంచార్జ్‌లు
మండల రిపోర్టర్‌లు కావలెను..

సంప్ర : 94932 72754

# ఓటు హక్కు ఉన్నవారు..
# ఓటు చోరీకి గురైనవారు

**దేశాన్ని రెండు వర్గాలుగా విభజిస్తున్నారు: రేవంత్‌రెడ్డి**
**పేదల ఓట్లు తొలగించేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపణ**
**ఢిల్లీలో ఇండియా కూటమి నిరసనలో పాల్గొన్న తెలంగాణ సీఎం**
**13 కోట్ల ఓట్లు తొలగిస్తే ప్రపంచంలోనే అతిపెద్ద హక్కుల హరణం**
**ఓట్ల తర్వాత రిజర్వేషన్లు, ప్రాథమిక హక్కులకూ ముప్పు: హెచ్చరిక**



**హైదరాబాద్, అక్టోబర్ 9 (నేటి ప్రభాత దర్శిని):**

దేశంలో ఓటు హక్కు ఉన్నవారు, ఓటు చోరీకి గురైనవారు అంటూ రెండు వర్గాలను సృష్టిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి బీజేపీపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఓటమి భయంతోనే పేదల ఓటు హక్కును హరించేందుకు ఆ పార్టీ కుట్ర చేస్తోందని విమర్శించారు. పేదలు, దళితులు, గిరిజనులు, ఇతర వెనుకబడిన తరగతులు, మైనారిటీలు బీజేపీకి వ్యతిరేకంగా మారుతున్నారనే భయంతో వారి ఓట్లను తొలగించాలని చూస్తోందని ఆరోపించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో ఇండియా కూటమి చేపట్టిన నిరసనలో రేవంత్‌రెడ్డి వరుసగా రెండో రోజు పాల్గొన్నారు. గురువారం రాజ్‌ఘాట్ వద్ద లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, ఇతర కూటమి నేతలతో కలిసి ధర్నాలో కూర్చున్నారు. ఈ సందర్భంగా సీఎం కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మతం, కులం, ప్రాంతం, భాష పేరుతో ప్రజలను విభజించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని, ప్రతిపక్షాలను బలహీనపరిచేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. సుమారు 13 కోట్ల మంది పౌరుల ఓట్లను తొలగిస్తే ప్రపంచంలోనే అతిపెద్ద ఓటు హక్కు హరణ ప్రక్రియ అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. 1952 నుంచి జరిగిన ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య పెరుగుతూ వచ్చిందని, ఇప్పుడు రాబోయే ఎన్నికల నాటికి మొత్తం ఓటర్ల సంఖ్య తగ్గే పరిస్థితిని సృష్టిస్తున్నారని విమర్శించారు. ఈ పోరాటం కాంగ్రెస్ లేదా ఇండియా కూటమికి మాత్రమే పరిమితమైనది కాదని, దేశ భవిష్యత్తుకు సంబంధించినదని పేర్కొన్నారు. ప్రజల ఓటు హక్కును తొలగిస్తే భవిష్యత్తులో రిజర్వేషన్లు, ప్రాథమిక హక్కులకు కూడా ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌ను తొలగించి, ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీజేపీ రాజకీయంగా తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు.

# ఎమ్మెల్యే వీడియో వివాదం.. షేర్ చేసిన వారిపై కేసు

**విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించారంటూ మల్‌రెడ్డి రంగారెడ్డిపై ఆరోపణలు**
**సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన బస్సు ఘటన వీడియో**
**బస్సు మలుపు తిరిగే సమయంలో ప్రమాదవశాత్తూ చేయి తగిలిందన్న యూత్ కాంగ్రెస్**
**బీఆర్ఎస్ కుట్రగా అభివర్ణిస్తూ పోలీసులకు ఫిర్యాదు**
**ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు**

**హైదరాబాద్, అక్టోబర్ 9 (నేటి ప్రభాత దర్శిని) :**

ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి బస్సు ప్రయాణ సమయంలో ఓ విద్యార్థినితో వ్యవహరించిన తీరుపై వివాదం నెలకొంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేస్తున్న వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎమ్మెల్యే ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వీడియోను ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ఇబ్రహీంపట్నం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వి. సికిందర్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 'మహాలక్ష్మి' ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలుతీరును పరిశీలించేందుకు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అక్టోబర్ 6న ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రయాణిస్తున్న టీజీఎస్‌ఆర్టీసీ బస్సు ఎక్కారు. ఈ సందర్భంగా ఓ కళాశాల విద్యార్థినితో మాట్లాడగా, పథకం వల్ల ఏడాదికి సుమారు రూ.45 వేల వరకు ఆదా అవుతోందని ఆమె తెలిపినట్లు కథనంలో పేర్కొన్నారు. ఈ సంభాషణ సమయంలో ఎమ్మెల్యే చేయి విద్యార్థినికి తగిలిన దృశ్యాలు వీడియోలో కనిపించడంతో వివాదం మొదలైంది. వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారంలోకి రావడంతో విమర్శలు వ్యక్తమయ్యాయి. దీనిపై స్పందించిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సికిందర్‌రెడ్డి, బస్సు మలుపు తిరుగుతున్న సమయంలో ప్రమాదవశాత్తూ ఎమ్మెల్యే చేయి విద్యార్థినికి తగిలిందని వివరణ ఇచ్చారు. ఈ ఘటనను బీఆర్ఎస్ నాయకులు ఉద్దేశపూర్వకంగా వక్రీకరించి ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఈ ప్రయత్నం జరుగుతోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు ఆధారంగా పరువుకు భంగం కలిగించే ప్రచారం, ఫోర్జరీ, ప్రజా శాంతికి విఘాతం కలిగించే చర్యలకు సంబంధించిన అభియోగాలతో పాటు ఐటీ చట్టంలోని సెక్షన్ 67 కింద పోలీసులు కేసు నమోదు చేసినట్లు కథనం తెలిపింది. ఘటనపై వచ్చిన ఆరోపణలు, యూత్ కాంగ్రెస్ వివరణ నేపథ్యంలో పోలీసుల దర్యాప్తులో వెలువడే వివరాలు కీలకం కానున్నాయి.



# జూరాల నీళ్లు వదిలిన రైతులపై కేసులు

**14 మంది రైతులపై పోలీసుల కేసు నమోదు**
**సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయంటూ రైతుల ఆవేదన**
**అధికారులు స్పందించకపోవడంతో గేట్లు ఎత్తిన రైతులు**
**ఇరిగేషన్ డీఈ ఫిర్యాదుతో చర్యలు**
**నీటి కోసం ధర్నా చేసిన బీఆర్ఎస్, బీజేపీ నేతలపైనా కేసులు**

**వనపర్తి, అక్టోబర్ 9 (నేటి ప్రభాత దర్శిని) :**

జూరాల ప్రాజెక్టు కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేసుకున్న 14 మంది రైతులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. వనపర్తి జిల్లా అమరచింత పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. సాగునీటి పారుదల శాఖ డిప్యూటీ ఇంజినీర్ (డీఈ) ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు అమరచింత ఎస్సై స్వాతి గురువారం వెల్లడించారు. సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని రైతులు గత కొంతకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు పలుమార్లు విన్నవించినా స్పందన లేకపోవడంతో సెప్టెంబర్ 19వ తేదీ సాయంత్రం రైతులు జూరాల ప్రాజెక్టు వద్దకు చేరుకుని గేట్లు ఎత్తి కాలువ ద్వారా తమ పొలాలకు నీటిని విడుదల చేసుకున్నట్లు సమాచారం. సెప్టెంబర్ 19, 20 తేదీల్లో జరిగిన ఈ పరిణామాలపై ఇరిగేషన్ డీఈ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాని ఆధారంగా రైతులపై చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఇదే వ్యవహారంలో సాగునీటి కోసం నిరసన తెలిపిన రాజకీయ నాయకులపైనా కేసులు నమోదయ్యాయి. జూరాల ప్రాజెక్టు నుంచి తక్షణమే సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 21న జమ్మిచేడు వద్ద ధర్నా నిర్వహించిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులపై కూడా కేసులు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఒకవైపు సాగునీరు అందక పంటలు దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తుండగా, మరోవైపు నీటిని విడుదల చేసుకున్న ఘటనపై కేసులు నమోదు కావడం స్థానికంగా చర్చనీయాంశమైంది.



# తెలంగాణలో మళ్లీ మండుతున్న ఎండలు

**ఆదిలాబాద్‌లో 37 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు**
**పగటి ఎండలు.. రాత్రివేళ ఉక్కపోతతో ప్రజల ఇబ్బందులు**
**భద్రాచలం, మహబూబ్‌నగర్‌లో 36.2 డిగ్రీల ఉష్ణోగ్రత**
**హైదరాబాద్‌లో 35 డిగ్రీలకు చేరిన పగటి ఉష్ణోగ్రత**
**రాష్ట్రం నుంచి నైరుతి రుతుపవనాల నిష్క్రమణ ప్రారంభం**



**హైదరాబాద్, అక్టోబర్ 8 (నేటి ప్రభాత దర్శిని) :**

తెలంగాణలో ఎండల తీవ్రత మళ్లీ పెరుగుతోంది. నైరుతి రుతుపవనాల నిష్క్రమణ ప్రక్రియ ప్రారంభం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. పగటిపూట ఎండ తీవ్రత, రాత్రివేళల్లో ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గురువారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో గరిష్ఠంగా 37 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదుకాగా, భద్రాచలం, మహబూబ్‌నగర్‌లో 36.2 డిగ్రీలు, హైదరాబాద్‌లో 35 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. రాష్ట్రం నుంచి నైరుతి రుతుపవనాల నిష్క్రమణ ఇప్పటికే ప్రారంభమైందని వాతావరణ కేంద్రం తెలిపింది. గురువారం ఉత్తర, మధ్య తెలంగాణ ప్రాంతాల నుంచి రుతుపవనాలు వెనుదిరిగాయని, శుక్రవారం నాటికి రాష్ట్రవ్యాప్తంగా వాటి నిష్క్రమణ పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు వివరించారు. రుతుపవనాల నిష్క్రమణ నేపథ్యంలో రానున్న రోజుల్లోనూ ఎండల తీవ్రత కొనసాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# కాళేశ్వరంలో చెత్త చూసి షాకైన టాలీవుడ్ డైరెక్టర్.. వైరల్‌గా మారిన పోస్ట్

**కాళేశ్వరం వద్ద పేరుకుపోయిన చెత్తపై వేణు ఉడుగుల ఆవేదన**
**దీనికి సంబంధించిన వీడియోను 'ఎక్స్'లో షేర్ చేసిన డైరెక్టర్**
**'మన కాళేశ్వరం.. దక్షిణ భారత త్రివేణి సంగమం కాదా?' అని ప్రశ్న**
**దుర్వాసనతో ఒక్క క్షణం కూడా నిలబడలేని స్థితిలో ఉందని ఆవేదన**
**అధికారంలో ఉన్న ప్రభుత్వం దీనిపై బాధ్యత తీసుకోవాలని సూచన**



**హైదరాబాద్, నేటి ప్రభాత దర్శిని**

కాళేశ్వరం వద్ద పేరుకుపోయిన చెత్తపై టాలీవుడ్ దర్శకుడు వేణు ఉడుగుల ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి సంబంధించిన వీడియోను 'ఎక్స్'లో షేర్ చేశారు. కాళేశ్వరం పరిస్థితిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 'మన కాళేశ్వరం.. దక్షిణ భారత త్రివేణి సంగమం కాదా?' అంటూ ప్రశ్నించారు. అంతటి పవిత్ర ప్రదేశం దుర్వాసనతో ఒక్క క్షణం కూడా నిలబడలేని స్థితిలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం పరిశుభ్రత లేకపోవడం మాత్రమే సమస్య కాదని అన్నారు. ఇది పరిపాలన, జవాబుదారీతనానికి సంబంధించిన అంశమని పేర్కొన్నారు. 'భక్తి అనేది వ్యక్తిగతం. కానీ నది ప్రజలందరిదీ' అని వేణు ఉడుగుల అన్నారు. కాళేశ్వరం ప్రస్తుత పరిస్థితికి గత ప్రభుత్వాలను నిందించడం సరికాదని స్పష్టం చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం దీనిపై బాధ్యత తీసుకోవాలని సూచించారు. వేణు ఉడుగుల పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాళేశ్వరం ప్రాంతాన్ని వెంటనే శుభ్రం చేయాలని నెటిజన్లు కోరుతున్నారు. పవిత్ర ప్రదేశాల పరిశుభ్రతపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. వేణు ఉడుగుల 'నీది నాది ఒకే కథ' సినిమాతో దర్శకుడిగా టాలీవుడ్‌కు పరిచయమయ్యారు. ఆ తర్వాత రానా దగ్గుబాటి హీరోగా 'విరాటపర్వం' తెరకెక్కించారు. సినిమాలతో పాటు సామాజిక, రాజకీయ అంశాలపై కూడా ఆయన తరచూ తన అభిప్రాయాలను వెల్లడిస్తుంటారు.

# బిచ్కుంద మున్సిపాలిటీలో నూతన బార్ ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

**కామారెడ్డి నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి. కామారెడ్డి, అక్టోబర్ 08, 2026:**



బిచ్కుంద ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మున్సిపాలిటీలో నూతనంగా బార్ ఏర్పాటు చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఆబ్కారీ అధికారి బి. ముకుంద రెడ్డి తెలిపారు. నూతన బార్ ఏర్పాటుకు సంబంధించి జిల్లా ఆబ్కారీ కార్యాలయంలో ఇప్పటివరకు 13 దరఖాస్తులు అందినట్లు ఆయన తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన వారు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులు ఫారం-1 ద్వారా రూ.1 లక్షను డిమాండ్ డ్రాఫ్ట్ లేదా చలాన్ రూపంలో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు మూడు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, ఆధార్ కార్డు, పాన్ కార్డు జిరాక్స్ ప్రతులను జత చేయాలని సూచించారు. దరఖాస్తులను అక్టోబర్ 12వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా ఆబ్కారీ కార్యాలయంలోని కార్యాలయ పనివేళల్లో సమర్పించవచ్చుని తెలిపారు. ఎంపికైన బార్‌కు సంబంధించి సంవత్సరానికి రూ.30 లక్షల ఎక్సైజ్ పన్నును ప్రభుత్వానికి నిబంధనల ప్రకారం విడతల వారీగా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. బార్ కేటాయింపు ప్రక్రియను అక్టోబర్ 16వ తేదీన ఉదయం 11.00 గంటలకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించనున్నట్లు జిల్లా ఆబ్కారీ అధికారి తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని ఆయన కోరారు.

# పాతబస్తీలో ఆపరేషన్ చబుత్ర



**నేటి ప్రభాత దర్శిని: హైదరాబాద్, యాకూత్ పుర:**

శాంతి భద్రతల పరిరక్షణ లో భాగంగా చార్మినార్ జోన్ పరిధిలోని సంతోష్ నగర్, మీర్ చౌక్. పోలీస్ స్టేషన్ ల పరిధి లో (బుధవారం)అర్ధరాత్రి వేళ ఆపరేషన్ చబుత్ర నిర్వహించారు. బస్తీలలో, కాలనీలలో అరుగులపై కూర్చొని కాలక్షేపం చేస్తున్న యువకులు, అలాగే రోడ్లపై అనవసరంగా ద్విచక్ర వాహనాలపై తిరుగుతున్న గుంపులను మరియు పార్కింగ్ వాహనాల్లో కూర్చొని మద్యం సేవిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ: అర్ధరాత్రి వేళ యువత అనవసరంగా తిరుగుతూ చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉండేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే నేర నియంత్రణ మరియు యువతలో అవగాహన పెంచడం లక్ష్యంగా ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపారు.

# దరఖాస్తులకు ఆహ్వానం

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**కామారెడ్డి నేటి ప్రభాత దర్శిని. ప్రతినిధి**

ఖరీఫ్ 2026-27 ధాన్యం కొనుగోలు సీజన్ సందర్భంగా జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో (గ్రాజం) సన్న రకం ధాన్యాన్ని గుర్తించి, ధృవీకరించేందుకు దీ.వొ.అగ్రికల్చర్ అగ్రికల్చర్ లో డిప్లొమా అర్హత కలిగిన వ్యక్తుల సేవలు 2 నెలల కాలానికి అవసరమున్నవనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ధాన్యం కొనుగోల కేంద్రాల సంఖ్య ,అర్హతను పరిగణనలోకి తీసుకుని, అర్హత కలిగిన వ్యక్తుల సేవలు కొరకు జిల్లా స్థాయి కమిటీ తుది నిర్ణయం తీసుకోబడుతుందన్నారు. ఆసక్తి , అర్హత కలిగిన అభ్యర్థులు తమ విద్యార్హతలు, అనుభవ వివరాలతో కామారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని సంప్రదించగలరనీ తెలిపారు.

# అక్రమ నాటుసారా తయారీపై ఎక్సైజ్ శాఖ దాడులు





**కామారెడ్డి నేటి ప్రభాత దర్శిని. ప్రతినిధి**

ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు, కామారెడ్డి ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పోశెట్టి ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్, సిబ్బంది మరియు సంబంధిత అధికారులు గురువారం రామారెడ్డి మండలంలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక దాడులు, తనిఖీలు నిర్వహించారు. కామారెడ్డి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కన్నాపూర్ తండా, దుబ్బ తండా, స్కూల్ తండా, జగదాంబ తండా, బట్టు తండా తదితర ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీల్లో కన్నెగూడెం తండా శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన 40 లీటర్ల బెల్లం పానకం తయారీకి వినియోగించే ఎఫ్‌జే వాష్‌ను గుర్తించి, అక్కడికక్కడే ధ్వంసం చేశారు. ఈ ఘటనకు సంబంధించి రెండు కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. అదేవిధంగా, పరిధిలోని కల్లు దుకాణాలను తనిఖీ చేసి, నాణ్యతా పరీక్షల నిమిత్తం కల్లు నమూనాలను సేకరించారు. అడ్లూర్ టీసీఎస్ డిపో, దేవునిపల్లి టీఎఫ్‌టీ దుకాణం నంబర్--4, అన్నారం టీఎఫ్‌టీ దుకాణం నంబర్--1 వద్ద కల్లు నమూనాలను సేకరించినట్లు అధికారులు తెలిపారు. అక్రమ నాటుసారా తయారీ, నిల్వ, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో అక్రమ మద్యం కార్యకలాపాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తూ ప్రత్యేక తనిఖీలు, దాడులు నిర్వహిస్తామని ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు.

# విలక్షణ నటుడు నానా పాటేకర్ కన్నుమూత









**75 ఏళ్ల వయసులో గుండెపోటుతో తుదిశ్వాస**

**గోవాలోని నివాసంలో అస్వస్థత.. ఆస్పత్రిలో చికిత్స**

**ప్రధాని మోదీ సహా ప్రముఖుల సంతాపం**

**మరాఠీ, హిందీ చిత్ర పరిశ్రమల్లో చెరగని ముద్ర**

**పూణేలోని స్వగ్రామం డోంజెలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు**

**ముంబై, అక్టోబర్ 8 (నేటి ప్రభాత దర్శిని):**

విలక్షణ నటనతో భారతీయ సినీ ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ప్రముఖ బాలీవుడ్ నటుడు నానా పాటేకర్ (75) గురువారం తెల్లవారుజామున కన్నుమూశారు. గోవాలోని తన నివాసంలో అస్వస్థతకు గురైన ఆయనను వ్యక్తిగత సిబ్బంది ఆస్పత్రికి తరలించగా, వైద్యులు సుమారు 45 నిమిషాలపాటు పునరుజ్జీవన చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకపోయింది. తెల్లవారుజామున 5.20 గంటల సమయంలో ఆయన మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ వార్తతో హిందీ, మరాఠీ చిత్ర పరిశ్రమల్లో విషాదం నెలకొంది. ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు నానా పాటేకర్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన విలక్షణ నటన, శక్తిమంతమైన సంభాషణలు, వైవిధ్యభరిత పాత్రలు తరతరాల ప్రేక్షకులకు గుర్తుండిపోతాయని ప్రధాని మోదీ నివాళులర్పించారు. మరాఠీ నాటక రంగం ద్వారా కళారంగంలోకి అడుగుపెట్టిన నానా పాటేకర్ తొలుత మరాఠీ చిత్రాల్లో నటించి, అనంతరం హిందీ చిత్ర పరిశ్రమలో అగ్రశ్రేణి నటుడిగా గుర్తింపు పొందారు. దాదాపు ఐదు దశాబ్దాల సినీ ప్రస్థానంలో ఎన్నో విభిన్న పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. జాతీయ చలనచిత్ర పురస్కారాలతో పాటు పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. నటనకే పరిమితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ పాల్గొని, రైతుల సమస్యలపై తనవంతు సహకారం అందించారు. ఆయన మృతిపట్ల పలువురు దర్శకులు, నటీనటులు తమ సంతాప సందేశాలను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. మహారాష్ట్రలోని పూణే సమీపంలోని ఆయన స్వగ్రామం డోంజెలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. నానా పాటేకర్ మరణంతో భారతీయ సినీ రంగం విలక్షణ నటుడిని కోల్పోయింది.

# జూనియర్ ఎన్టీఆర్ అభిమానులపై సీపీ సజ్జనార్ ఆగ్రహం.. కారణమిదే!

**తన ఫొటోను మార్ఫ్ చేశారంటూ ఎన్టీఆర్ ఫ్యాన్స్‌పై సజ్జనార్ అసంతృప్తి**

**సోషల్ మీడియాలో వైరల్ అయిన ఫొటో ఏఐ సృష్టించిన ఫేక్ అని స్పష్టీకరణ**

**ఈ విషయాన్ని గమనించాలంటూ నటుడు ఎన్టీఆర్‌ను ట్యాగ్ చేసిన వైనం**

**నిజనిజాలు తెలుసుకోకుండా కంటెంట్‌ను ఫార్వర్డ్ చేయవద్దని నెటిజన్లకు విజ్ఞప్తి**

**చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**



**హైదరాబాద్, నేటి ప్రభాత దర్శిని**

జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల తీరుపై పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తన ఫొటోను మార్ఫింగ్ చేసి, ఒక ఫేక్ చిత్రాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేయడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ విషయాన్ని నేరుగా నటుడు జూనియర్ ఎన్టీఆర్ దృష్టికి తీసుకెళ్తూ ఆయన అధికారిక 'ఎక్స్' ఖాతాను ట్యాగ్ చేయడం గమనార్హం. ఇటీవల 'చుట్టమల్లే' పాట వివాదానికి సంబంధించి ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు 'సౌత్ డిజిటల్ మీడియా' అనే ఎక్స్ ఖాతాలో ఒక పోస్ట్ ప్రత్యక్షమైంది. దీనికి జత చేసిన ఫొటోలో, ఒక వ్యక్తికి ముసుగు వేసి ఉండగా, ఆయన పక్కన పోలీసులు, కొందరు ఎన్టీఆర్ అభిమానులు ఉన్నట్లు కనిపించింది. ఈ ఫొటోలో కమిషనర్ సజ్జనార్ చిత్రం కూడా ఉంది. ఇది కొద్దిసేపట్లోనే వైరల్ కావడంతో సజ్జనార్ స్పందించారు. వైరల్ అవుతున్న ఆ ఫొటో నిజమైనది కాదని, అది పూర్తిగా ఏఐతో సృష్టించిన డీప్‌ఫేక్ చిత్రమని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి ఫేక్ కంటెంట్‌ను చూసి మోసపోవద్దని, వాస్తవాలను నిర్ధారించుకోకుండా ఫార్వర్డ్ చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆన్‌లైన్‌లో కనిపించే ప్రతీదాన్ని గుడ్డిగా నమ్మవద్దని సూచించారు. ఈ ఫేక్ ఫొటోను కొందరు ఎన్టీఆర్ అభిమానులే ప్రచారంలోకి తెచ్చినట్లు గుర్తించిన సజ్జనార్.. "మీ అభిమానుల్లో కొందరు నా ఫొటోను ఈ విధంగా దుర్వినియోగం చేస్తున్న అంశాన్ని దయచేసి గమనించండి" అంటూ జూనియర్ ఎన్టీఆర్‌ను ట్యాగ్ చేస్తూ కోరారు. సైబర్ నేరాలు, డీప్‌ఫేక్‌లపై నిరంతరం ప్రజలను అప్రమత్తం చేసే సజ్జనార్ స్వయంగా ఇలాంటి ఫేక్ ప్రచారానికి గురికావడం సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. ఏఐని ఆయుధంగా వాడుతూ తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# టేస్కాబ్ ఛైర్మన్ రేసులో కేకే..





### క్రియాశీల రాజకీయాల్లో రాణిస్తున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దసరా లోపు కీలక పదవిలో కేకే

**(నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి ) ఎల్లారెడ్డి పేట అక్టోబర్ 08:**

ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కేకే మహేందర్ రెడ్డికి ఎట్టకేలకు టేస్కాబ్ ఛైర్మన్ పదవి వరించనుందని ప్రచారం జోరుగా సాగుతుంది. కాంగ్రెస్ పార్టీలో పలుమార్లు సిరిసిల్ల ఎమ్మెల్యేగా పోటీ చేసి మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే కేటీఆర్ చేతుల్లో పరాజయం పొందిన కేకే మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉండి క్రియాశీల రాజకీయాల్లో రాణిస్తూనే ఉంటూ ఢిల్లీ అధిష్టానం పెద్దల ఆశీస్సులు పొంది ఇట్టి పదవి దక్కించుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కేకే మహేందర్ రెడ్డికి సంబంధించిన వ్యక్తిగత వివరాలను సీఎం రేవంత్ రెడ్డికి ఢిల్లీ అధిష్టానం పెద్దలకు కేంద్ర , రాష్ట్ర ఇంటలిజెన్స్ వర్గాలు సమాచారం అందించినట్లు తెలిసింది. గత ప్రభుత్వ హయంలో టేస్కాబ్ చైర్మన్‌గా పనిచేసిన గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామానికి చెందిన కొండూరి రవీందర్ రావు ఇట్టి పదవిలో సుదీర్ఘకాలంగా పనిచేశారు. ఇటీవల రవీందర్ రావు అట్టి పదవి నుండి వైదొలిగారు. ఇటీవల సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో కేకే మహేందర్రెడ్డి అనుచరవర్గం మొత్తం వందల సంఖ్యలో గాంధీ భవన్‌కు వెళ్లి మహేందర్ రెడ్డికి ప్రోటోకాల్ పదవి ఇవ్వాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్‌కు విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్లకు వచ్చి బహిరంగ సభ నిర్వహిస్తున్న సమయానికంటే ముందే కేకే మహేందర్ రెడ్డికి కేబినెట్ స్థాయి పదవి వస్తుందని ఆశించిన చివరకు నిరాశే ఎదురయింది. కానీ సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ అనంతరం కేకే మహేందర్ రెడ్డి కి అదృష్టం కలిసి వచ్చినట్లు ప్రచారం జరుగుతుంది. దసరా పండగ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డికి ఇట్టి పదవికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడనున్నట్లు కేకే అనుచరులు తెలిపారు.

**కేకే అనుచరుల్లో వెలివేరుస్తున్న ఆనందం**

సిరిసిల్ల నుంచి ప్రాతినిధ్యం వహించిన మాజీ మంత్రి కేటీఆర్ స్థానంలో స్థానికంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలంటే సుదిరే కాలంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న కేకే మహేందర్ రెడ్డి కి కీలక పదవి అప్పగిస్తే ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని భావించి ఢిల్లీ పెద్దల ఆశీర్వాదంతో కేకేకు పదవి కట్టబెట్టనున్నారు. గతంలో కూడా ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తికే టేస్కాబ్ చైర్మన్ పదవి బాధ్యతలు ఇవ్వగా బిఆర్ఎస్ పార్టీ బలోపేతం అయింది. ఈ పరిణామాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పాగా వేయాలంటే కీలకమైన పదవులతోనే సాధ్యమని భావిస్తున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ దసరాలోపు కేకేకు కీలక బాధ్యతలు అప్పగించనుంది

# ధాన్యం మార్కెట్లో కల్లోలం.. సిండికేట్ దాడి





### రైతుల వద్దకే ఏపీ మహారాష్ట్ర మిర్యాలగూడ వ్యాపారులు క్వింటాలుకు రూ .లు 4000 ఆఫర్.
### అడ్డుపడుతున్న స్థానిక దళారులు..
### 500 తగ్గించాలని బెదిరింపులు.
### హార్వెస్టర్లు కోతలు బంద్ కల్లాల్లోనే నిలిచిపోయిన ధాన్యం.
### ఎమ్మెల్యే పోచారం పోలీసులకు బాధితుల ఫిర్యాదు విచారణకు ఆదేశం.

**నేటి ప్రభాతదర్శిని బాన్సువాడ ప్రతినిధి.**

ఖరీఫ్ సీజన్ ధాన్యానికి మార్కెట్లో సన్న రకాల ధాన్యానికి డిమాండ్ పెరిగింది. ధరలు రికార్డు స్థాయిలో పెరగడంతో రైతుల ఇంట ఆనందం వెల్లివిరిస్తుంటే మరోవైపు స్థానిక దళారులు సిండికేట్ మారి ధరలు తగ్గించడంతో రైతులకు శాపంగా మారింది. ఇతర రాష్ట్రల వ్యాపారులు పోటీపడి రికార్డు ధరలు చెల్లిస్తుంటే వారిని అడ్డుకుంటూ తక్కువ ధరకు ధాన్యాన్ని లాక్కోవడానికి స్థానిక దళాలు ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటన నిజామాబాద్ కామారెడ్డి ఉమ్మడి జిల్లాల సరిహద్దు మండలాలలో కలకలం రేపు ఉంది.

**ఆకాశాన్నింటిన డిమాండ్ రికార్డు ధరలు.**

ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితులు సాగు విస్తీర్ణం తగ్గడంతో పక్క రాష్ట్రంలో దిగుబదులు తగ్గడంతో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని వర్ని ,చందూర్, ఎడపల్లి,నందిపేట్, మాక్లూర్,బాన్సువాడ, కోటగిరి,బీర్కూర్ మండలాలలో పచ్చి ధాన్యానికి తీవ్రమైన డిమాండ్ ఏర్పడింది. 2026-27 ఖరీఫ్ సీజన్ కు కేంద్ర ప్రభుత్వం సాధారణ రకానికి 2441,బి గ్రేడ్ రకానికి ఏ గ్రేడ్ రకానికి 2461 మద్దతు ధరను నిర్ణయించింది. తెలంగాణ ప్రభుత్వం సన్న రకాల అదనంగా ఇచ్చే 500 బోనస్ తో కలిపి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలుకు 2961 లభిస్తుంది. అయితే ప్రైవేట్ మార్కెట్లో పరిస్థితి దీనికి పూర్తిగా భిన్నంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్రలతో పాటు రాష్ట్రంలోని మిర్యాలగూడ నుంచి వచ్చిన వ్యాపారులు నేరుగా రైతుల కల్లాల వద్దకే వచ్చి నగదు చేతిలో పెట్టి ఆర్ఎన్ఆర్ బీపీటీ జైశ్రీరామ్ సన్న రకాల ధాన్యానికి 3500 నుంచి 4000 రూపాయల వరకు కొనుగోలు చేయడానికి ముందుకు వస్తున్నారు. తక్షణమే నగదు అందుతుందని తో రైతులు ప్రైవేటు వ్యాపారులకి ధాన్యాన్ని విక్రయించేందుకు మక్కువ చూపుతున్నారు.

**స్థానిక వ్యాపారులు సిండికేట్ గా మారి బెదిరింపులు... నిలిచిపోయిన కోతలు.**

బయటి రాష్ట్రాల వ్యాపారాలు ఇస్తున్న అధికధరను చూసి స్థానికులు వ్యాపారులు ఓర్వలేక వ్యాపారులు దళారులు సిండికేట్ గా ఏర్పడ్డారు బయట నుంచి వచ్చే వ్యాపారులను బెదిరిస్తూ దాన్యం కొనుగోలు చేయకుండా అడ్డుకుంటున్నారు. వారం క్రితం వర్ని మండలంలో క్వింటాలుకు 3800 ఉండగా బయట వ్యాపారులను బెదిరించడంతో బుధవారం నాటికి ఒక్కసారిగా 3300 కు పడిపోయింది సిండికేట్ వ్యాపారుల వేధింపులు బయట వ్యాపారు వెనక్కి తగ్గడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు తమ పంటను ఎవరికి అమ్ముకోవాలో తెలియక స్థానిక వ్యాపారులు 500 వరకు ధర తగ్గించి అడుగుతుండడంతో 3300 రూపాయలకు పడిపోయింది.వరి కోత మిషన్లు నిలిపివేసి కోతను ఆపివేశారు.

**స్పందించిన ఎమ్మెల్యే పోచారం .. నిజామాబాద్ సీపీకి ఫిర్యాదు.**

సిండికేట్ వేధింపుల నుంచి తమను కాపాడి న్యాయమైన ధర దక్కేల చూడాలని కోరుతూ వర్ని మండలంలోని సిద్దాపూర్ వ్యాపారులు సిండికేట్ గా మారి ధాన్యం ధర తగ్గించారని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి రైతులకు తీసుకెళ్లారు దీనిపై ఎమ్మెల్యే స్పందించి నిజామాబాద్ సిపి సాయి చైతన్య కి ఫోన్ చేసి మాట్లాడారు వారిని ఇతర మండలాల్లో దాన్యం కొనుగోలు చేస్తున్న బయటి రాష్ట్రాల వ్యాపారులను బెదిరిస్తున్న స్థానిక వ్యాపారులను నియంత్రించాలని అవసరమైతే వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

# గీత కార్మికుడి కల్లు గుడిసె ధ్వంసం..

### టీఎస్పీ లైసెన్సు గుత్తేదారుకు ఇవ్వాలని ఒత్తిడి..



**నేటి ప్రభాతదర్శిని బాన్సువాడ ప్రతినిధి.**

బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట్ గ్రామంలో గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న ఓ వ్యక్తికి చెందిన కల్లు గుడిసెను అదే గ్రామానికి చెందిన 15 మంది టి ఎఫ్ టి లైసెన్స్ దారులు గురువారం ధ్వంసం చేసినట్లు బాధితుడు రవీందర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుత్తేదారుకు టి ఎఫ్ టి లైసెన్సు ఇవ్వాలని, లేనిపక్షంలో ఎటువంటి దాడులకైనా సిద్ధమంటూ వారు హెచ్చరించినట్లు బాధితుడు పేర్కొన్నారు. కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారికి రక్షణ కల్పించడంతో పాటు, ప్రభుత్వం గీత కార్మికుల సమస్యలను పరిష్కరించి వారి ఉపాధికి భరోసా కల్పించాలని, ఉమ్మడి డిపోలు ఏర్పాటు చేసి అక్రమ రవాణా చేస్తున్న వారిపై ఉన్నత అధికారులు చర్యలు చేపట్టాలని,ఘటనపై సంబంధిత అధికారులు విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, బాధితుడికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

### బిజెపి రాష్ట్ర నాయకులు దామెర రామ్ సుధాకర్ రావు



**నేటి ప్రభాత దర్శిని ధర్మపురి అక్టోబర్ 8**

ధర్మపురి: నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజా పాలన జీవితం పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు నెల రోజులపాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఇందులో భాగంగా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు దామెర రామ్ సుధాకర్ రావు మాట్లాడుతూ నేడు కార్యకర్తలు చేసిన రక్తదానం వల్ల అనారోగ్యంతో ఉన్న రోగులకు కొంత ఊరటనిచ్చి వారి కుటుంబాలలో వెలుగు నింపుతున్నారని అన్నారు. సెప్టెంబర్ 17వ తేదీన నరేంద్ర మోడీ జన్మదినాని పురస్కరించుకుని ధర్మపురి నియోజకవర్గంలో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నరేంద్ర మోడీ పాలనలో దేశం ముందుకు దూసుకుపోతుందని ఆత్మ నిర్భర్ పేరుతో వికసిత భారత్ లక్ష్యంగా మేడ్ ఇండియా మేక్ ఇండియా స్కిల్ ఇండియా లాంటి పథకాల ద్వారా యువతలో మేధావులలో ఉన్న సృజనాత్మక శక్తిని శక్తిని వెలికి తీసి స్వదేశీ పరిజ్ఞానాన్ని పెంపొందింపజేసి భారత దేశ కీర్తి ప్రతిష్టలను పెంచి ప్రపంచంలోని అభివృద్ధి చెందిన అగ్రరాజ్యాల సరసన నిలబెట్టే ప్రయత్నంలో 11వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థను నాలుగవ స్థానంలో నిలిపాడని అన్నారు.నరేంద్ర దౌత్య విధానం వల్ల ప్రపంచంలోని ఏదేశ పర్యటనకు వెళ్లిన నరేంద్రమోడీని పెద్దన్నలా చూస్తూ పాదాభి వందనం చేస్తున్నారని.రానున్న రోజుల్లో భారత దేశాన్ని విశ్వ గురువు స్థానంలో నిలబెట్టడానికి నరేంద్ర మోడీ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు నిస్వార్థంతో ఎప్పుడూ ప్రజాసేవలో ముందుంటారని రక్తదానం చేసిన కార్యకర్తలను అభినంది బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓరగంటి చంద్రశేఖర్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రిపెల్లి సత్యమ్ ధర్మపురి పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్ జిల్లా సీనియర్ నాయకులు కస్తూరి సత్యం మంచే రాజేష్ అన్ని మండలాల అధ్యక్షులు మరియు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తల సేమియా వ్యాధి చిన్నారుల ప్రాణాలను కాపాడుదాం

### 15 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం

### ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు

**నేటి ప్రభాత దర్శిని కామారెడ్డి దోమకొండ అక్టోబర్ 8**



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల సేమియా వ్యాధి గురించిన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది చిన్నారులు తల సేమియా వ్యాధితో బాధపడుతున్నారని ఆ చిన్నారుల ప్రాణాలను కాపాడాలంటే ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం వారి జీవితాంతం అవసరం ఉంటుందని వారికి కావలసిన రక్తాన్ని అందజేయడానికి రక్తదాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. రక్త కొరత వలన చిన్నారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారి ప్రాణాలను కాపాడడం కోసం రాష్ట్రవ్యాప్తంగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తామన్నారు.6 వేల యూనిట్లకు పైగా రక్తాన్ని ఇప్పటివరకు తల సేమియా వ్యాధి చిన్నారులకు అందజేయడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శంకర్, అధ్యాపకులు వసంత్,గంగాధర్, శ్రీనివాస్,వినోద్, గంగారం,అనిల్,సరిత లు పాల్గొనడం జరిగింది.

# మేము సీజింగ్ వెహికల్స్ డిపార్ట్మెంట్లో పనిచేస్తాం

**అనుమానం వచ్చి ఐడి కార్డు అడుగుతే పారిపోయారు**




**నేటి ప్రభాత దర్శిని సిద్దిపేట అక్టోబర్ 8**

సిద్దిపేట జిల్లా టోల్ ప్లాజా వద్ద ఈ గుర్తు తెలియని వ్యక్తులు మేము సీజింగ్ వెహికల్స్ డిపార్ట్మెంట్లో పని చేస్తావని చెప్తున్నారు వీళ్ళు ఐడి కార్డ్ ఏది మీది మరి మీరు ఎక్కడి నుంచి వచ్చిర్రు అని అంటే ఐడి కార్డు చూపించకుండానే పారిపోయింద్రు మరి వీళ్ళు ఏ డిపార్ట్మెంట్లో పనిచేస్తారు ఎవరి పని ఏం పని చేస్తారు తెలపడం లేదు కాబట్టి వచ్చిపోయేవారిని దార్యంబడి ఆటకాయించి ఆపి వాళ్ళు జబర్దస్తీ గా బండ్ల నాపడం వలన ప్రయాణికులు భయభ్రాంతులకు అవుతున్నారు. ఇప్పుడు ఫైనాన్స్ కట్టని బల్లలు సీజింగ్ అయిన వెహికల్స్ను పట్టుకోవడానికి ఒక పద్ధతి ఉంటది వీళ్ళు ఆ పేరు చెప్పుకుంటా రోడ్లమీద వచ్చే పోయే వెహికల్స్ ను ఆపుతుంటే ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు కాబట్టి దయచేసి పోలీస్ డిపార్ట్మెంట్ వారు వీరి పైన చర్య తీసుకోవాల: సీజింగ్ డిపార్ట్మెంట్ అని చెప్పి వచ్చిపోయే దారి వెంబడి వాళ్ల బండ్లను ఆపడం భయభ్రాంతులకు గురిచేసి వీల్లేంటిది అంటే ఐడి కార్డ్ అలాగా అడగగానే పారిపోయారు మరి వీళ్ళు దొంగలా దొరలా అనేది పోలీస్ డిపార్ట్మెంట్ వీరి పైన మెగా పెట్టాల్సిందిగా వీరి పైన చర్య తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# కులం పేరుతో దూషించిన కేసులో డీఎస్పీ విచారణ.

**ఘటన స్థలాన్ని పరిశీలించి ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాల సేకరణ.**



**(నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి ) ఎల్లారెడ్డిపేట , అక్టోబర్ 08:**

ఎల్లారెడ్డిపేట గ్రామంలో కులం పేరుతో దూషించారనే ఫిర్యాదుపై సిరిసిల్ల డీఎస్పీ కె. నాగేంద్రచారి గురువారం విచారణ చేపట్టారు. కేసు దర్యాప్తులో భాగంగా ఆయన సంఘటన జరిగిన ప్రదేశానికి చేరుకుని ఘటనకు సంబంధించిన వివరాలను పరిశీలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన కొప్పెల్లి (కోపెల్లి) సత్తవ్వ, భర్త నర్సయ్య, వయస్సు 48 సంవత్సరాలు, ఎస్సీ మాల కులానికి చెందిన ఆమె ఇంటి వద్దకు అదే గ్రామానికి చెందిన గన్న పద్మారెడ్డి, గన్న బాల్‌రెడ్డి వచ్చి కాంపౌండ్ వాల్‌ను ధ్వంసం చేయడంతో పాటు తనను కులం పేరుతో దూషించారని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ ఫిర్యాదు మేరకు నమోదైన కేసు దర్యాప్తులో భాగంగా డీఎస్పీ కె. నాగేంద్రచారి సంఘటన స్థలాన్ని స్వయంగా పరిశీలించారు. ఘటన జరిగిన తీరుపై స్థానికంగా వివరాలు సేకరించడంతో పాటు సంఘటనకు సంబంధించిన ఆధారాలను పరిశీలించారు. అలాగే కేసులోని సాక్షుల వాంగ్మూలాలు, ఇతర సంబంధిత అంశాలపై విచారణ జరిపినట్లు తెలిపారు. కేసు దర్యాప్తులో లభించే ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలు, ఇతర సమాచారాన్ని సమగ్రంగా పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టనున్నట్లు డీఎస్పీ కె. నాగేంద్రచారి వెల్లడించారు. కులం పేరుతో దూషణలు, దాడులు వంటి ఘటనలపై చట్టప్రకారం కఠినంగా వ్యవహరిస్తామని పోలీసులు స్పష్టం చేశారు.

# హైదరాబాద్‌లో ఇండియా కూటమి 'సేవ్ డెమోక్రసీ' ర్యాలీలో ఉద్రిక్తత.. పలువురు నేతల అరెస్ట్

**హైదరాబాద్, నేటి ప్రభాత దర్శిని**

'సేవ్ డెమోక్రసీ' పేరుతో ఇండీ కూటమి హైదరాబాద్‌లో నిర్వహించిన 'ఛలో లోక్‌భవన్' కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నుంచి లోక్‌భవన్ వరకు కూటమి నేతలు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, అజారుద్దీన్, శ్రీధర్‌బాబు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు. లోక్‌భవన్ వద్దకు ర్యాలీ చేరుకున్న సమయంలో పోలీసులు భారీగా బారికేడ్లు ఏర్పాటు చేసి నేతలను ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, కూటమి నేతలకు మధ్య వాగ్వాదం జరిగింది. కొంతసేపు అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీంతో మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, వేం నరేందర్‌రెడ్డి తదితరులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని డీసీఎంలో తరలించారు.

# భూముల రీ సర్వే వివరాలు కచ్చితంగా నమోదు చేయాలి




**క్షేత్రస్థాయిలో పారదర్శకంగా సర్వే పూర్తి చేయాలి : కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**(నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి) ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 08:**

భూముల రీ సర్వే ప్రక్రియలో క్షేత్రస్థాయిలో ప్రతి వివరాన్ని కచ్చితత్వంతో నమోదు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. భూభారతి కింద చేపట్టనున్న భూముల రీ సర్వేపై రెవెన్యూ, సర్వే శాఖ అధికారులకు గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ముందుగా భూభారతి కింద భూముల రీ సర్వే చేపట్టడం వల్ల కలిగే ప్రయోజనాలు, రీ సర్వే ఉద్దేశం, పాటించాల్సిన నిబంధనలు, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన విధానం తదితర అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు. కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలో భూముల రీ సర్వే కోసం 18 రోవర్ యంత్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం నియమించిన లైసెన్స్ సర్వేయర్లు రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని సూచించారు. రెవెన్యూ అధికారులు, లైసెన్స్ సర్వేయర్లతో కూడిన బృందాల ద్వారా రీ సర్వే ప్రక్రియను నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు.

**గ్రామసభ నిర్వహించి ప్రజలకు అవగాహన**

రీ సర్వే ప్రారంభానికి ముందుగా సంబంధిత గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. రీ సర్వే ఎందుకు చేపడుతున్నారు, దాని వల్ల కలిగే ప్రయోజనాలు, సర్వే ప్రక్రియ ఏ విధంగా కొనసాగుతుంది అనే విషయాలను గ్రామస్థులకు స్పష్టంగా వివరించాలని ఆదేశించారు. సర్వే నిర్వహించనున్న భూముల వివరాలను ముందుగానే ప్రజలకు తెలియజేయాలని సూచించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శితో పాటు జీపీఓ కూడా సర్వే ప్రక్రియలో భాగస్వాములు కావాలని తెలిపారు. ముందుగా గ్రామ సరిహద్దుల సర్వే నిర్వహించాలని, అనంతరం సంబంధిత భూముల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేయాలని సూచించారు.

**ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రాధాన్యం**

గ్రామ సరిహద్దుల సర్వే సమయంలో రెవెన్యూ, నీటిపారుదల, అటవీ తదితర శాఖల అధికారులకు ముందస్తుగా సమాచారం అందించి, అవసరమైన చోట్ల వారు కూడా సర్వేలో పాల్గొనేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో సేకరించే భూముల వివరాల్లో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని, రీ సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్షకులు, డిప్యూటీ తహసీల్దార్లు, ఆర్ఐలు, జీపీఓలు, సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలి

**బచ్చన్నపేట మండలంలోని చిన్నరాంచర్ల గ్రామంలో గల మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**నేటి ప్రభాత దర్శిని జనగామ అక్టోబర్ 8**

పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం, జిల్లాలోని బచ్చన్నపేట మండలంలోని చిన్నరాంచర్ల గ్రామంలో గల మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా సందర్శించి, పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన, మౌలిక వసతులు, వంట గది, పరిసరాల పరిశుభ్రత, తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఐదో తరగతి గదిని సందర్శించిన కలెక్టర్, విద్యార్థుల సంఖ్య, విద్యా బోధనకు సంబంధించిన వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. తరగతిలో 20 మంది విద్యార్థులు ఉన్నారని ఉపాధ్యాయులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్, వారి అభ్యసన స్థాయిని పరీక్షించారు. విద్యార్థులతో ఆంగ్ల పాఠాలను చదివించి, వారు పాఠ్యాంశాలను ఏ మేరకు అర్థం చేసుకుంటున్నారో తెలుసుకున్నారు. అదే విధంగా పాఠశాలలోని ఒకటి, రెండు, మూడు తరగతి గదులను కూడా కలెక్టర్, సందర్శించి, విద్యార్థుల విద్యాభ్యాసాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందాయా? అని ఆరా తీశారు. కొంత మంది విద్యార్థులు ఏకరూప దుస్తులు ధరించకపోవడంపై వారిని కారణం అడిగి తెలుసుకున్న కలెక్టర్, విద్యార్థులందరూ తప్పనిసరిగా ఏకరూప దుస్తులు ధరించి, పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు పాఠశాల విద్యే పునాది అని కలెక్టర్ స్పష్టం చేశారు.



**అంగన్వాడీ, పూర్వ ప్రాథమిక పాఠశాల గదుల పరిశీలన**

పాఠశాలలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రం, పూర్వ ప్రాథమిక పాఠశాల గదులను కలెక్టర్ పరిశీలించారు. చిన్నారులకు అందుతున్న వసతులు, పరిసరాల పరిశుభ్రత, తదితర అంశాలను పర్యవేక్షించారు. చిన్నారులకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

**పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి**

పాఠశాల వంట గదిని కలెక్టర్ తనిఖీ చేసి, పరిశుభ్రత, వంట గది నిర్వహణ, తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యంగా, పరిశుభ్రమైన వాతావరణంలో తయారయ్యేలా చూడాలని సూచించారు. పాఠశాల ఆవరణలోని పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించిన కలెక్టర్, ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. పాఠశాల ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలు, అనవసరమైన చెత్తాచెదారం తొలగించి, విద్యార్థులకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు. పాఠశాలలో ఉపయోగంలో లేని పాత సామగ్రిని పరిశీలించిన కలెక్టర్, అవసరం లేని వస్తువులను పాఠశాలలో నిల్వ ఉంచవద్దని సూచించారు. వాడుకలో లేని సామగ్రిని క్రమబద్ధంగా తొలగించి, పాఠశాల గదులు, ఆవరణను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ తనిఖీలో సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే రీసర్వే ప్రధాన ఉద్దేశం... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ప్రతి భూమికి భూధార్ నంబర్ తో పాటు సరిహద్దులతో స్పష్టమైన మ్యాప్**

**రైతులు సర్వే సమయంలో అందుబాటులో ఉండి అధికారులకు సహకరించాలి**

**కల్లూరు మండలం రఘునాధ్ గూడెం గ్రామంలో నిర్వహిస్తున్న భూ రీ సర్వే ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**నేటి ప్రభాత దర్శిని ఖమ్మం, అక్టోబర్- 08:**

భవిష్యత్ లో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రతి భూమికి భూదార్ నెంబర్ తో పాటు రైతుల భూముల సరిహద్దులు, విస్తీర్ణాన్ని స్పష్టమైన మ్యాప్ తో రీసర్వే చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. గురువారం సత్తుపల్లి నియోజకవర్గం లో జిల్లా కలెక్టర్ పర్యటించారు. కల్లూరు మండలం రఘునాధ్ గూడెం, రఘునాధ్ బంజర గ్రామాలలో రైతుల సమక్షంలో చేపట్టిన భూ రీసర్వే ప్రక్రియ ను, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పొలం గట్టపై రైతులతో కలెక్టర్ ముచ్చటించి, రీ సర్వే పై వారి అభిప్రాయాలను తెలుసుకొని, రైతులు అడిగిన పలు సందేహాలకు వివరణ ఇస్తూ వారి అనుమానాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, దాదాపు వందేళ్ల తర్వాత ప్రభుత్వం రైతుల సమక్షంలో పారదర్శకంగా భూముల రీసర్వే చేపడుతోందన్నారు. ప్రతి భూమికి భూధార్ నంబర్ కేటాయించి, ఎల్పీఎం ద్వారా వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, రైతులకు పాస్‌బుక్‌లో మ్యాప్ తో కలిపి అందిస్తామని తెలిపారు. భూముల సరిహద్దులు, రికార్డులు, విస్తీర్ణంలో ఉన్న తేడాలను పరిశీలించి చుట్టూ ప్రక్కల రైతుల సంతకాలతో పంచనామా చేసి నమోదు చేస్తామని చెప్పారు. రీసర్వే ద్వారా ఎవరి భూమిని తగ్గించడం లేదా పెంచడం ప్రభుత్వ ఉద్దేశం కాదని, క్షేత్రస్థాయిలో భూమే ప్రమాణంగా ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు సర్వేయర్లు అధికారులు గ్రామానికి వచ్చినప్పుడు తప్పనిసరిగా అందుబాటులో ఉండి తమ భూముల సరిహద్దులను చూపించాలని కలెక్టర్ కోరారు. ప్రతి సర్వే నంబర్‌కు ముందస్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, సర్వే తేదీలను రైతులకు ముందుగానే తెలియజేసి, నోటీసులు అందిస్తామని అన్నారు. రీసర్వే అనంతరం రైతుల సమక్షంలో భూమి విస్తీర్ణం, సరిహద్దులు, నమోదైన వివరాలను అక్కడికక్కడే వివరిస్తామని, రైతులకు సమస్యలు లేదా అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే రైతుల కోరికమేరకు మరలా కూడా రీ సర్వే చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల తహసీల్దార్, గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులు, సర్వే సిబ్బంది, రైతులు, భూ యజమానులు తదితరులు పాల్గొన్నారు.




# వయోవృద్ధుల అనుభవం, జ్ఞానం సమాజానికి ఎంతో విలువైనది

**వయోవృద్ధుల ఆరోగ్యం, సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**కామారెడ్డి నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి.**

కామారెడ్డి: అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై వయోవృద్ధులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా 80 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు కలిగిన వయోవృద్ధులను ప్రత్యేకంగా సత్కరించారు. జిల్లా కలెక్టర్ శాలువాలు కప్పి వారిని ఘనంగా సన్మానించారు. సమాజ నిర్మాణంలో వయోవృద్ధులు అందించిన సేవలు, వారి అనుభవాలు, జ్ఞానాన్ని కొనియాడారు. వయోవృద్ధులకు గౌరవం, ఆప్యాయత కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, వయోవృద్ధులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతిరోజూ క్రమం తప్పకుండా నడక, యోగా, తగిన వ్యాయామాలు చేయాలని సూచించారు. వయస్సు పెరిగే కొద్దీ ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వహిస్తూ సమతుల్య ఆహారం తీసుకోవాలని, వైద్యుల సూచనలను పాటించాలని తెలిపారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వయోవృద్ధుల అనుభవం, జ్ఞానం సమాజానికి ఎంతో విలువైనదని, వారి సూచనలు యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. వయోవృద్ధుల సంక్షేమం, ఆరోగ్యం, భద్రతతో పాటు వారు గౌరవప్రదమైన జీవితం గడిపేలా అవసరమైన సహకారం అందించాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకునేలా వారికి అవసరమైన అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోదావరి, పున్న రాజేశ్వర్, రాజన్న, జిల్లా సంక్షేమ అధికారి



వెంకటేష్, జిల్లా సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ ప్రతినిధులు, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వయోవృద్ధులు ఉత్సాహంగా పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. వయోవృద్ధుల పట్ల సమాజంలో గౌరవం, ఆప్యాయత, బాధ్యత మరింత పెంపొందించాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. వయోవృద్ధుల సేవలను గుర్తించి, వారిని సత్కరించి నిర్వహించిన ఈ కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# క్షయ వ్యాధి నిర్మూలనకు సమష్టి కృషి చేయాలి





**2030 నాటికి టీబీ రహిత భారత్ సాధనే లక్ష్యం**
**జిల్లాలో 832 టీబీ కేసులు ఉన్నట్లు కలెక్టర్ వెల్లడి**
**ఏడు టీబీ ముక్త్ గ్రామ పంచాయతీల గుర్తింపు**
**రోగులకు నెలనెలా మందులు, వైద్య సేవలు**
**టీబీ రోగులకు అండగా నిలవాలని పిలుపు**

**కామారెడ్డి, అక్టోబర్ 8 (నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి):**

క్షయ వ్యాధి నిర్మూలనకు అధికారులు, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పిలుపునిచ్చారు. 2030 నాటికి దేశాన్ని క్షయ వ్యాధి రహితంగా మార్చాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట్, ఎన్‌సీసీ కమాండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జోష్ బృందాలను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వార్డు, మండల స్థాయిలో ఆరోగ్య బృందాలను ఏర్పాటు చేసి టీబీపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అనుమానితులకు వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కామారెడ్డి జిల్లాలో ఇప్పటికే ఏడు టీబీ ముక్త్ గ్రామ పంచాయతీలను గుర్తించినట్లు తెలిపారు. దగ్గు, తుమ్ముల ద్వారా క్షయ వ్యాధి వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సాయంత్రం వేళల్లో జ్వరం, ఆకలి తగ్గడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. మధుమేహం, రక్తపోటు ఉన్నవారు, పొగతాగే అలవాటు ఉన్నవారు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో నిర్వహించే వైద్య శిబిరాల వివరాలను ముందుగానే ప్రజలకు తెలియజేసి, అనుమానితులు పరీక్షలు చేయించుకునేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం 832 టీబీ కేసులు ఉన్నాయని, రోగులకు ప్రతి నెలా వైద్య సిబ్బంది ఇళ్లకు వెళ్లి మందులు అందించడంతో పాటు అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నారని వివరించారు. నిక్షయ్ పోషణ్ యోజన ద్వారా చికిత్స పూర్తయ్యే వరకు టీబీ రోగులకు రూ.6,000 పోషణ భత్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. నిక్షయ్ మిత్ర కార్యక్రమం ద్వారా రోగులను దత్తత తీసుకుని పోషకాహారం అందించాలని కోరారు. వైద్యుల సూచనల మేరకు నిర్దేశిత కాలం పాటు మందులను క్రమం తప్పకుండా వాడితే క్షయ వ్యాధిని నయం చేసుకోవచ్చని తెలిపారు. టీబీ రోగులను దూరంగా ఉంచకుండా వారికి మానసిక ధైర్యం, అవసరమైన సహకారం అందించాలని, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది ఒక్కొక్కరు ఒక రోగిని దత్తత తీసుకుని ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు. గ్రామస్థాయిలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు సమన్వయంతో పనిచేయాలని, వ్యాధి నిర్మూలనపై విస్తృత ప్రచారానికి మీడియా సహకారం తీసుకోవాలని తెలిపారు. అనంతరం టీబీ ముక్త్ భారత్ అభియాన్‌ను విజయవంతం చేసి క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఎన్‌సీసీ, మై భారత్ క్యాడెట్లు, వైద్య సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులకు ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహణ

**కంటి ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**కామారెడ్డి నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి.**





కామారెడ్డి: 27వ ప్రపంచ దృష్టి దినోత్సవం-2026 సందర్భంగా గురువారం కామారెడ్డి ప్రభుత్వ వృద్ధాశ్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నేత్ర పరీక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వృద్ధాశ్రమాన్ని పరిశీలించిన కలెక్టర్, ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమంలోని వయోవృద్ధులకు ఆటో రిఫ్రాక్టోమీటర్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహించారు. కంటిశుక్లం గుర్తింపుతో పాటు దృష్టి లోపాలను నిర్ధారించేందుకు రిఫ్రాక్షన్ పరీక్షలు చేపట్టారు. కంటిశుక్లం ఉన్నవారిని గుర్తించి, ఉచిత కంటిశుక్లం శస్త్రచికిత్స కార్యక్రమం కింద ఐఓఎల్ శస్త్రచికిత్స కోసం బోధన్‌లోని లయన్స్ ఐ హాస్పిటల్‌కు తరలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, వయోవృద్ధుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యంగా వయస్సు పెరిగే కొద్దీ కంటి సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా నేత్ర పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కంటిశుక్లం వంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స పొందితే దృష్టిని మెరుగుపరుచుకోవచ్చన్నారు. వయోవృద్ధులకు అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వెంకట్, జిల్లా సంక్షేమ అధికారి వెంకటేష్, వృద్ధాశ్రమ సిబ్బంది, వైద్యాధికారి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ

**పూలతో అందంగా బతుకమ్మల అలంకరణ**
**సాంప్రదాయ పాటలతో మార్మోగిన వేడుకలు**
**పాల్గొన్న ఆర్య వైశ్య సంఘం మహిళలు**
**శ్రీ షిరిడి సాయిబాబా మందిరం ఎదుట సంబరాలు**
**బతుకమ్మ నిమజ్జనం.. వాయినాల ఇచ్చిపుచ్చుకోలు**







**ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 8 (నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి):**

పితృ అమావాస్య సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండలంలో గురువారం సాయంత్రం ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో..' అంటూ మహిళలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. తొలిరోజు సందర్భంగా తంగేడు, గునుగు, బంతి, పట్టణం బంతి, పట్టుకుచ్చు, తామర, గుమ్మడి పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరం ఎదుట ఆర్య వైశ్య సంఘం మహిళలు ఒకచోట చేరి 'ఒక్కేసి పువ్వేసి సందమామ.. ఒక్క జాములో సందమామ', 'చిత్తు చిత్తుల బొమ్మ.. శివుని ముద్దుల గుమ్మ.. అందాల బొమ్మ దొరికెనమ్మో ఈ వాడలోన' వంటి సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ సందడి చేశారు. పాటలతో పరిసరాలు మార్మోగాయి. తొలిరోజు వేడుకలు ముగిసిన అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలు పరస్పరం వాయినాలు ఇచ్చిపుచ్చుకుని పండుగ సంప్రదాయాన్ని కొనసాగించారు.

# అక్రమ ఇసుక రవాణాపై కేసు నమోదు.

**ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు**
**ఎల్లారెడ్డిపేట ఎస్సై ఎన్. రమేష్ హెచ్చరిక.**

**(నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి ) ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 08:**



ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఎల్లారెడ్డిపేట పోలీసులు పట్టుకుని, డ్రైవర్‌తో పాటు యజమానిపై కేసు నమోదు చేశారు. ఎస్సై ఎన్. రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం ఉదయం 8 గంటల సమయంలో ధూమాల గ్రామ శివారులో అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్ డ్రైవర్‌ను విచారించగా హరిదాస్‌నగర్ గ్రామానికి చెందిన అదరవేణి పరుశురాములు (41), తండ్రి ఎల్లయ్యగా గుర్తించారు. పదిర గ్రామంలోని మానేరు వాగు నుంచి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ట్రాక్టర్ యజమాని ఉప్పుల ప్రభాకర్ ఆదేశాల మేరకు ఇసుకను తరలిస్తున్నట్లు డ్రైవర్ తెలిపినట్లు ఎస్సై పేర్కొన్నారు. దీంతో ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి, డ్రైవర్ పరుశురాములు, ట్రాక్టర్ యజమాని ఉప్పుల ప్రభాకర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను తరలించడం చట్టవిరుద్ధమని, అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఎన్. రమేష్ హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు గుర్తిస్తే పోలీసుల దృష్టికి తీసుకువచ్చి, దాని నియంత్రణకు ప్రజలు సహకరించాలని కోరారు.

# పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**నేటి ప్రభాత దర్శిని, అక్టోబర్ 8 (ముస్తాబాద్-ప్రతినిధి) :**



ముస్తాబాద్ మండల చీకోడ్ గ్రామా సర్పంచ్ బొమ్మేన ఆంజనేయులు ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి కలెక్టర్ ఆర్థిక సహాయంగా కంపెల్లి నర్సయ్య తండ్రి శివయ్య కు ఎం ఆర్ ఓచేతుల మీదుగా 50 వేల రూపాయలు అందజేశారు.గత 25 సంవత్సరాల నుండి చీకోడు గ్రామానికి నల్ల ఆపరేటర్ గా పని చేస్తున్న గ్రామ పంచాయతి కి పని చేస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన కంపెల్లి నర్సయ్య కు నలుగురు కూతుర్లు ఉన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చీకోడ్ గ్రామస్తులు ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## నానా పటేకర్ మరణం.. తనుశ్రీ వ్యాఖ్యలపై దుమారం.. అయినా వెనక్కి తగ్గని నటి

**'అతడు నాకు ఈవిల్ డెడ్' అంటూ వ్యాఖ్యల సమర్థన**

**గతంలో ఎదురైన వేధింపుల వల్లేనని వివరణ**

**తనుశ్రీ వ్యాఖ్యలపై సినీ కార్మిక సంఘం ఆగ్రహం**



దివంగత నటుడు నానా పటేకర్‌ను ఉద్దేశించి నటి తనుశ్రీ దత్తా చేసిన 'ఈవిల్ డెడ్' వ్యాఖ్య వివాదాస్పదంగా మారింది. అయితే తన వ్యాఖ్యను ఆమె గట్టిగా సమర్థించుకుంది. తనకు ఎదురైన చేదు అనుభవాల దృష్ట్యా ఆయన 'ఈవిల్ డెడ్' లాంటి వారేనని స్పష్టం చేసింది. అక్టోబర్ 8న నానా పటేకర్ (75) గోవాలోని తన నివాసంలో గుండెపోటుతో కన్నుమూసిన సంగతి తెలిసిందే. నానా మరణవార్త తెలిసిన వెంటనే తనుశ్రీ తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియో పోస్ట్ చేసింది. "ఈ రోజు చాలా విచిత్రమైన రోజు. సాయంత్రం మీడియా అంతా 'ఈవిల్ డెడ్' గురించే అడుగుతుంది. దీనిపై ఎలా స్పందించాలో ఆలోచించాక మాట్లాడతాను. ఆయన కుటుంబానికి నా సంతాపం" అని పేర్కొంది. ఆ తర్వాత ముంబైలో మీడియాతో మాట్లాడుతూ "నాకు ఆయన ఈవిల్ డెడ్ లాంటి వ్యక్తే. బాధితురాలిగా గత ఐదేళ్లుగా నేను ఎంత మానసిక వేదన అనుభవించానో నా కోణంలోంచి చూడండి" అంది. కేసును వెనక్కి తీసుకోవాలని తనపై తీవ్ర ఒత్తిడి తెచ్చారని, అనేక ప్రలోభాలు పెట్టారని, అయినా తాను వెనక్కి తగ్గలేదని వివరించారు. 2018లో దేశంలో చీమీశీ ఉద్యమం ఊపందుకున్న సమయంలో తనుశ్రీ దత్తా.. నానా పటేకర్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు చేసింది. 2008లో 'హార్న్ ఓకే ప్లీజ్' సినిమా పాట చిత్రీకరణ సమయంలో ఈ ఘటన జరిగిందని ఆమె ఆరోపించింది. అయితే, ఈ ఆరోపణలపై సరైన ఆధారాలు లేవంటూ 2019లో పోలీసులు క్లోజర్ రిపోర్ట్ దాఖలు చేశారు. తాజాగా తనుశ్రీ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. అఖిల భారతీయ సినీ కార్మిక సంఘం (ఏఐసీడబ్ల్యూఏ) సైతం ఆమె వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది. ఇది సున్నితత్వం లేని, సిగ్గుచేటైన చర్య అని అభివర్ణించింది. సినిమా రంగానికి, సమాజానికి నానా పటేకర్ చేసిన సేవలను గుర్తుచేసింది. ఒకవైపు సినీ పరిశ్రమ పటేకర్ మృతికి సంతాపం తెలుపుతుండగా, తనుశ్రీ మాత్రం తన పాత అనుభవాలను గుర్తుచేసుకుంటూ తన వైఖరికే కట్టుబడి ఉండటం చర్చనీయాంశంగా మారింది.

## పవన్ కల్యాణ్ అంటే చిన్నప్పటి నుంచి క్రేజ్: ఆనంది

**పవన్ కల్యాణ్ తన చిన్ననాటి క్రష్ అని చెప్పిన నటి ఆనంది**

**ఆయన మ్యానరిజమ్స్, స్టైల్ అంటే తనకు ఇష్టమని వెల్లడి**

**పవన్ సినిమా వస్తే ఇంట్లో పండగ వాతావరణం ఉంటుందని వ్యాఖ్య**



తెలుగు, తమిళ చిత్రాలతో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆనంది.. ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కల్యాణ్‌పై చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. చిన్నప్పటి నుంచి తాను పవన్ కల్యాణ్‌కు పెద్ద అభిమానినని, ఆయనే తన క్రష్ అని ఆమె తన మనసులోని మాటను వెల్లడించారు. తన తాజా చిత్ర ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఆనంది మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా, మీకు ఇష్టమైన హీరో ఎవరు? అని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆమె ఏమాత్రం తడుముకోకుండా సమాధానమిచ్చారు. "చిన్నప్పటి నుంచి నాకు పవన్ కల్యాణ్ గారంటే ఎంతో ఇష్టం. నిజం చెప్పాలంటే చిన్నతనం నుంచే ఆయనే నా క్రష్" అంటూ తన అభిమానాన్ని చాటుకున్నారు. పవన్ కల్యాణ్ సినిమా విడుదలవుతోందంటే చాలు, తమ ఇంట్లో పండగ వాతావరణం నెలకొంటుందని ఆమె వ్యాఖ్యానించారు. వెండితెరపై ఆయన ప్రదర్శించే విలక్షణమైన మ్యానరిజమ్స్, స్టైల్‌ను తాను ఎంతగానో ఇష్టపడతానని తెలిపారు. నటిగా చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టి, తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న తర్వాత కూడా పవన్‌పై ఉన్న అభిమానం ఏమాత్రం తగ్గలేదని ఆమె స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆనంది చేసిన ఈ వ్యాఖ్యలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.

## 22 ఏళ్లకే పెళ్లి.. 'సూపర్' బ్యూటీ ఆయేషా టకియా ఇప్పుడు ఎక్కడుంది? ఏం చేస్తోంది?

**చిన్న వయసులోనే సినిమాలకు దూరమైన ఆయేషా టకియా**

**22 ఏళ్లకే వ్యాపారవేత్త ఫర్హాన్ అజ్మీని వివాహం చేసుకుని వ్యక్తిగత జీవితానికే ప్రాధాన్యం**

**కొన్నేళ్ల క్రితం ముఖంలో మార్పులపై ప్లాస్టిక్ సర్జరీ ఆరోపణలతో తీవ్ర ట్రోలింగ్ ఎదుర్కొన్న నటి**

**ప్రస్తుతం కుటుంబంతో గడుపుతున్న వైనం**

**సోషల్ మీడియాకు కూడా దాదాపుగా దూరంగా ఉంటూ ప్రశాంతమైన జీవితం**



తెలుగులో నాగార్జున సరసన 'సూపర్', బాలీవుడ్‌లో సల్మాన్ ఖాన్ సరసన 'వాంటెడ్' సినిమాలో నటించి ఎంతో గుర్తింపు తెచ్చుకున్న ఆ క్యూట్ హీరోయిన్ ఆయేషా టకియా గుర్తుందా? బ్లాక్‌బస్టర్ సినిమాల తర్వాత ఆమె కెరీర్ మరో స్థాయికి వెళుతుందని అందరూ భావించారు. కానీ, ఉన్నట్టుండి ఆమె వెండితెరకు దూరమైంది. కెరీర్ అత్యున్నత స్థాయిలో ఉన్నప్పుడు స్టార్‌డమ్‌ను వదిలి, కుటుంబ జీవితాన్ని ఎంచుకున్న ఆయేషా టకియా ప్రస్తుత జీవితంపై ఓ ప్రత్యేక కథనం. చాలా చిన్న వయసులోనే మోడలింగ్‌తో కెరీర్ ప్రారంభించిన ఆయేషా, షాహిద్ కపూర్‌తో కలిసి నటించిన 'ఐ యామ్ ఎ కంప్లాన్ గర్ల్' యాడ్‌తో దేశవ్యాప్తంగా పాపులర్ అయింది. ఫల్గుణి పాఠక్ పాడిన "మేరీ చునార్ ఉడ్ ఉడ్ జాయే" మ్యూజిక్ వీడియోతో ఆమె యువతలో ఎంతో క్రేజ్ సంపాదించుకుంది. 2004లో 'టార్జాన్: ది వండర్ కార్' చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టి, తొలి సినిమాకే ఫిలింఫేర్ ఉత్తమ నూతన నటి అవార్డును గెలుచుకుంది. ఆ తర్వాత వచ్చిన 'సోచా నా థా', నటనకు ప్రాధాన్యమున్న 'డోర్' వంటి చిత్రాలతో నటిగా మంచి పేరు తెచ్చుకుంది. ఇక 2009లో ప్రభుదేవా దర్శకత్వంలో వచ్చిన 'వాంటెడ్' ఆమె కెరీర్‌లోనే అతిపెద్ద కమర్షియల్ హిట్‌గా నిలిచింది. కెరీర్ ఇలాంటి పీక్స్‌లో ఉన్నప్పుడే ఆయేషా తన జీవితంలో కీలక నిర్ణయం తీసుకుంది. 2009 మార్చి 1న, తన 22వ ఏట, ప్రముఖ రెస్టారెంట్ వ్యాపారి ఫర్హాన్ అజ్మీని వివాహం చేసుకుంది. పెళ్లి తర్వాత నటనకు పూర్తిగా గుడ్‌బై చెప్పి, తన కుటుంబ జీవితానికే పూర్తి సమయం కేటాయించాలని నిర్ణయించుకుంది. వారికి 2013లో కుమారుడు మైకేల్ జన్మించాడు. భర్త వ్యాపారంలో సహాయం చేస్తూ, జంతు సంరక్షణ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఆమె తన జీవితాన్ని గడుపుతోంది. అయితే, కొన్నేళ్ల తర్వాత ఆమె మరోసారి వార్తల్లో నిలిచింది, కానీ ఈసారి అందుకు కారణం సినిమాలు కాదు. 2017లో ఆమె ముఖంలో స్పష్టమైన మార్పులు కనిపించే కొన్ని ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఆమె పెదాలు, ముఖం లావుగా కనిపించడంతో, ప్లాస్టిక్ సర్జరీ లేదా బొటాక్స్ చేయించుకున్నారంటూ తీవ్రమైన ట్రోలింగ్ జరిగింది. అయితే ఈ ప్రచారాన్ని ఆయేషా ఖండించింది. కొన్ని ఫోటోలను మార్ఫింగ్ చేశారని, ఈ ట్రోలింగ్‌ను తాను నవ్వుతూ ఎదుర్కొన్నానని ఆమె స్పష్టం చేసింది. అప్పటి నుంచి ఆయేషా దాదాపుగా బాలీవుడ్ వెలుగులకు, సోషల్ మీడియాకు దూరంగానే ఉంటోంది. తన ఇన్‌స్టాగ్రామ్‌లోని పోస్టులన్నింటినీ తొలగించి కేవలం ఒకే ఒక్క పోస్ట్‌ను ఉంచిందంటే ఆమె ఎంత ప్రైవసీ కోరుకుంటోందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం తన కుమారుడు, కుటుంబంతో కలిసి ముంబైలో ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతోంది. ఒకప్పుడు స్టార్‌డమ్‌ను చూసి, ఆ తర్వాత వ్యక్తిగత జీవితానికే ప్రాధాన్యతనిస్తూ ఇండస్ట్రీకి దూరమైన నటీమణులలో ఆయేషా టకియా ఒకరిగా నిలిచిపోతుంది.

## ఫేక్ న్యూస్, ఏఐ కంటెంట్.. ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన కంగనా రనౌత్

**తన వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోరుతూ ఢిల్లీ హైకోర్టులో కంగనా పిటిషన్**

**ఫేక్ న్యూస్, ఏఐ కంటెంట్ ద్వారా తన ప్రతిష్ఠకు భంగం కలుగుతోందని ఆవేదన**

**ప్రతివాదులకు సమన్లు జారీ చేసిన న్యాయస్థానం**

**తదుపరి విచారణను 2027 ఫిబ్రవరి 3కి వాయిదా వేసిన కోర్టు**



ప్రముఖ నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ తన వ్యక్తిత్వ, ప్రచార హక్కుల పరిరక్షణ కోరుతూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన పేరు, ఫోటో, గొంతును వాణిజ్యపరంగా వినియోగిస్తున్నారని, ముఖ్యంగా తప్పుడు వార్తలు, కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో సృష్టించిన కంటెంట్ ద్వారా తన ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్నారని ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ చేపట్టిన న్యాయస్థానం, ప్రతివాదులకు సమన్లు జారీ చేసింది. జస్టిస్ వికాస్ మహాజన్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. కంగనా రనౌత్ తరఫున న్యాయవాది సాకేత్ సిక్రీ వాదనలు వినిపిస్తూ, ఆమె ప్రతిష్ఠను మసకబార్చే విధంగా ఉన్న పలు వెబ్ లింకులను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వీటిలో కొన్ని యానిమేటెడ్ వీడియోలు, మీమ్స్ రూపంలో ఉన్నాయని, అవి వ్యంగ్య ధోరణిలో ఉన్నట్లు కోర్టు వ్యాఖ్యానించింది. అయితే, ప్రస్తుత దశలో వాటిని తొలగించాలని తాము ఒత్తిడి చేయడం లేదని కంగనా తరఫు న్యాయవాది స్పష్టం చేశారు. దావాకు సంబంధించిన నోటీసులు ముందే అందడంతో, కొందరు ప్రతివాదులు ఇప్పటికే అభ్యంతరకర కంటెంట్‌ను తొలగించారని ఆయన న్యాయస్థానానికి వివరించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, కంగనా పిటిషన్‌పై ప్రతివాదులకు సమన్లు జారీ చేయడంతో పాటు మధ్యంతర ఉత్తర్వుల దరఖాస్తుపై నోటీసులు ఇచ్చింది. పిటిషన్ నుంచి కొందరు ప్రతివాదుల పేర్లను తొలగించిన నేపథ్యంలో, సవరించిన జాబితాను దాఖలు చేయాలని కంగనా న్యాయవాదిని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను 2027 ఫిబ్రవరి 3వ తేదీకి వాయిదా వేసింది. ఇటీవల కాలంలో ప్రముఖులు తమ వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోసం న్యాయస్థానాలను ఆశ్రయించడం పెరిగింది. గతంలో అమితాబ్ బచ్చన్, అనిల్ కపూర్, రజనీకాంత్, జాకీ ష్రాఫ్ వంటి అగ్ర నటుల విషయంలో ఢిల్లీ హైకోర్టు సానుకూల ఉత్తర్వులు ఇచ్చింది. వారి పేరు, గొంతు, సంభాషణలను అనుమతి లేకుండా వాడరాదని స్పష్టం చేసింది. ఈ క్రమంలో, తప్పుడు వార్తలు, ఏఐ-జనరేటెడ్ కంటెంట్ వంటి ఆధునిక సవాళ్లతో కంగనా దాఖలు చేసిన ఈ పిటిషన్ ప్రాధాన్యత సంతరించుకుంది.

## 'నన్ను కాల్చేందుకు కట్టెలు దాచి ఉంచా'.. నానా పటేకర్ పాత వ్యాఖ్యలు వైరల్!

**గతంలోనే తన దహన సంస్కారాల కోసం 480 కేజీల కట్టెలు సిద్ధం చేసుకున్నానని వెల్లడి**

**పొడి కట్టెలతోనే తనను దహనం చేయాలని, తడి కట్టెలు వాడొద్దని విజ్ఞప్తి**

**పొగ వల్ల కన్నీళ్లు వస్తే నాకోసం ఏడుస్తున్నారని అపోహ పడతారంటూ వ్యాఖ్య**

**జీవితం, మరణంపై తనకున్న విలక్షణమైన తాత్వికతను పంచుకున్న నానా**

ప్రముఖ విలక్షణ నటుడు నానా పటేకర్ (75) గోవాలోని తన నివాసంలో ఈరోజు ఉదయం కన్నుమూశారు. ఆయన మరణవార్తతో చిత్ర పరిశ్రమ దిగ్భ్రాంతికి గురైంది. ఈ విషాద సమయంలో ఆయన తన మరణం, దహన సంస్కారాల గురించి గతంలో చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. జీవితం పట్లనే కాకుండా మరణం పట్ల కూడా ఆయనకున్న నిర్మోహమాటమైన, విలక్షణమైన వైఖరి అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. 2023 సెప్టెంబర్ లో 'ది వ్యాక్సిన్ వార్' సినిమా ప్రమోషన్ల సందర్భంగా ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో నానా పటేకర్ మరణంపై తన తాత్విక ఆలోచనలను పంచుకున్నారు. తన దహన సంస్కారాల కోసం 12 మణుగుల (సుమారు 480 కేజీలు) కట్టెలను తాను ఇప్పటికే సిద్ధం చేసి పెట్టుకున్నానని ఆయన ఆ ఇంటర్వ్యూలో వెల్లడించారు. "నాకు 12 మణుగుల కట్టెలు అవసరమవుతాయని నాకు తెలుసు. అదే నా చివరి ఆస్తి. దానితోనే నేను వెళ్లిపోతాను" అని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాదు తన దహనానికి ఎండిన కట్టెలను మాత్రమే వాడాలని ఆయన స్పష్టంగా కోరారు. "నేను నా 12 మణుగుల కట్టెలను సిద్ధంగా ఉంచాను. అవి బాగా ఎండిపోయాయి. వాటితోనే నన్ను దహనం చేయండి. దయచేసి తడి కట్టెలను అస్సలు ఉపయోగించవద్దు" అని ఆయన విజ్ఞప్తి చేశారు. దీనికి గల కారణాన్ని కూడా ఆయన చాలా విభిన్నంగా వివరించారు. తడి కట్టెలు వాడితే వచ్చే పొగ వల్ల అక్కడ ఉన్నవారి కళ్లలో నీళ్లు వస్తాయని, అది చూసి తన కోసం వారు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని అపోహ పడే అవకాశం ఉంటుందని అన్నారు. తన మరణ సమయంలో అలాంటి గందరగోళం ఉండకూడదని, తన కోసం ఎవరూ ఏడ్చినట్లు భ్రమ కలగకూడదని ఆయన బలంగా ఆకాంక్షించారు. భౌతిక ఆస్తులు, సంపదలు అశాశ్వతమని, మరణం అనేది జీవితంలో ఒక కఠిన వాస్తవమని తాను నమ్ముతానని ఆ ఇంటర్వ్యూలో తెలిపారు. మరణాన్ని కూడా ఇంత నిర్లిప్తంగా, తాత్వికంగా స్వీకరించిన నానా పటేకర్ వైఖరి ఆయన వ్యక్తిత్వానికి అద్దం పడుతోందని పలువురు గుర్తుచేసుకుంటున్నారు.

